జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 7 | మార్చి | 2025 ◆ పేజీలు : 6



# పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

2 లో..

- పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పరాభవం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో కూడిన విజయం 5,494 మెజారిటీతో గెలుపు
- 60 గంటల ఉత్కంఠకు తెర
- అంజిరెడ్డిని అభినందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కాషాయ దళం సంబరాలు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల వివరాలు:
- మొత్తం పోలయిన ఓట్లు 2,52,007
- చెల్లుబాటయిన ఓట్లు 2,24,336
- చెల్లని ఓట్లు 27,671
- గెలుపు కోటా ఓట్లు 1,12,169



## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో మార్చి 6, (ప్రజాజ్యోతి)*

విద్యార్థులు త్రిగురు కాకుండా పరీక్షలు ప్రిపేర్ కావాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) హైస్కూల్లో గురువారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షల నిమిత్తం జయీా భవ – విజయీా భవ ఉత్తమ ప్రతిభ

మిగతా 2 లో...



## ఎసిబి వలకు చిక్కిన ధర్మపురి పట్టణ మున్సిపల్ కమీషనర్

*ధర్మపురి (మార్చి 06)ప్రజా జ్యోతి :*

ఎసిబి వలకు చిక్కిన జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్.20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




2 లో...

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలి

*ధర్మపురి (మార్చి 06)ప్రజా జ్యోతి*

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని గురువారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసంధర్బంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసారు.అనంతరం మార్చి నెల 10 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్బంగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించే స్థానిక బ్రాహ్మణ సంఘం పక్కన గల యాగశాల స్థలాన్ని ఆలయ అర్చకులు,అధికారులు మండల నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేద పండితులు,అర్చకులు, ఆలయ అధికారుల సలహాలు,అభ్యర్థనల మేరకు మొదటి సారి



మిగతా 2 లో...

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలి





(మొదటి పేజీ తరువాయి...)

కనబరిచేందుకు వారు మంచిగా పరీక్షలు రాయడానికి జయిభావ విజయీ భవ అనే పాంప్లెట్ ఆవిష్కరించి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రకాశ్ మాట్లాడుతూ రానున్న 10,వ తరగతి పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యానికి కాపాడుకోవాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాలలో కావాల్సిన లైటింగ్ , బాత్రూమ్స్ త్రాగునీరు వంటి ఏర్పాట్లు చేస్తున్నాము అని తెలిపారు. ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు ప్రోటోకాల్ ప్రకారం తరలించడం జరుగుతుంది ప్రశ్న పత్రాలు లీక్ కాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ కాకుండా సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని వేసవికాలం నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్ , మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో మధుసుధన్ జిల్లా విద్యా అధికారి , రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల క్రైమ్, మార్చి6, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లా లో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల రోజుల ( మార్చి 1వ తేది నుండి 31 వరకు ) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి.సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

*కరీంనగర్ బ్యూరో, మార్చి06, (ప్రజాజ్యోతి)*



టీచర్స్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కమలం జోరు కొనసాగింది.అటు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యతో పాటు, ఎంతో ఉత్కంఠ రేపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. చివరి వరకు పోరాడినా కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పలేదు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరూకూడా కోటా ఓటుకు చేరు కోలేదు. దీనితో రెండో ప్రాధాన్యత ఓట్లు ఫలితాలలో భాగంగా 54 మంది ఎలిమినేషన్ అయ్యారు. తర్వాత కూడా ఫలితం తేలకపోవడంతో మూడో స్థానంలో నిలిచిన ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లలో ఫలితం రావడంతో.రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 503 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.దీంతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో పాటు, రెండో ప్రాధాన్యత ఓట్లలో వచ్చిన ఆధిక్యతను కలుపుకొని బీజేపీ అభ్యర్థి 5,494 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి,కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ప్రకటించారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కమలం జోరు కొనసాగింది. ఎంతో ఉత్కంఠ రేపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయన్ని కైవసం చేసుకున్నారు.ఆఖరి వరకు పోరాడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పరాభవం ఎదురైయింది.మొదటి ప్రాధాన్యత ఓట్ల లో ఎవరు కోటా ఓటు కు చేరకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లు ఫలితాన్ని తేల్చాయి. 54 మంది ఎలిమినేషన్ తర్వాత కూడా ఫలితం తేలకపోవడంతో మొదట మూడో స్థానంలో వున్న ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లతో ఫలితం వచ్చింది.పట్టభద్రులు 2,52,007 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా,అందులో 27,671 ఓట్లు చెల్లుబాటు కాలేదు.2,24,336 ఓట్లు 1,12,169 ఓట్లను కోటాగా ప్రకటించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల తో పాటు 54 మంది ఎలిమినేషన్ అనంతరం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 78,635 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 73,644, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 63,404 ఓట్లు సాధించారు. 56 మంది పోటీలో ఉండా గా 54 మందికి కలిపి కేవలం 17,244 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం.54 మంది ఎలిమినేషన్ అనంతరం ప్రసన్నహరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించే సమయంలో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు తీవ్రఉత్కంఠకు లోనయ్యారు.చివరకు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండోప్రాధాన్యత ఓట్లలో సైతం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 503 ఓట్ల మెజార్టీ సాధించారు. బీజేపీకి 18,507 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 17,554 ఓట్లు వచ్చాయి,మొదటి ప్రాధాన్యత ఓట్లతో పాటు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యతా ఓట్లల్లో వచ్చిన ఆధిక్యతను కలుపుకొని బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 5,494 ఓట్ల మెజార్టీ సాధించారు. దీంతో ఎన్నికల అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారని ప్రకటించారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన అంజిరెడ్డిని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభినందించి సంబరాలు జరుపుకున్నారు.

---

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలి





(మొదటి పేజీ తరువాయి...)

స్వామి వారి కల్యాణాన్ని దేవాలయం లోపల కాకుండా బయట నిర్వహించడం జరుగుతుందని,స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,మంచినీళ్లు,మొబైల్ టాయిలెట్లు,పార్కింగ్ తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని,ఆగమశాస్త్రం,వేద పండితుల సూచనలు,సలహాల మేరకు,సమయానుకూలంగా కల్యాణాన్ని పూర్తి చేయాలని,స్వామి వారి కళ్యాణం అనంతరం కూడా అట్టి స్థలం చుట్టూ కంచె వేసి కేవలం స్వామి వారి కళ్యాణం కొరకు మాత్రమే అట్టి స్థలాన్ని వినియోగించాలని,దానికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,అలయ అర్చకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పతకాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు

**చొప్పదండి, మార్చి 6 (ప్రజా జ్యోతి):**



రాష్ట్ర స్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయి లో ప్రథమ ,ద్వితీయ స్థానాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. టీ తరుణ్ కుమార్ బి .కృష్ణ (ఎనిమిదవ తరగతి) ఎం భీమేష్ ( ఏడవ తరగతి ) ప్రథమ స్థానం సిహెచ్ ఐశ్వర్య పి మమత (ఏడవ తరగతి) ద్వితీయ స్థానం సంబంధించిన మెరిట్ సర్టిఫికెట్లను మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ప్రధానం చేశారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు కరీంనగర్ లో జరిగాయి.ఈ సందర్భంగా మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆట పోటీల్లో పథకాలు సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజి రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూ నైపుణ్యాలను పెంపొందించడం కారణంగా పాఠశాల విద్యార్థులు క్రీడల లో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. వీరు రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో పతకాలు సాధించిన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ అభినందించారు. అదే విధంగా ఉపాధ్యాయులు ,విద్యార్థులు వీరికి అభినందనలు తెలిపారు.

# సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), మార్చి – 06:**



సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో ఈరోజు సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

**బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

**చొప్పదండి, మార్చి 6 (ప్రజా జ్యోతి ):**



తెలంగాణలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందని అందుకు నిదర్శనం తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలని జిల్లా బిజెపి కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకొని 12 జిల్లాల్లో బిజెపి మరింత బలపడిందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ఘన విజయం సాధించడంతో బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు.రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా.. మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని, రాష్ట్రంలో అధికారపార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారన్నారు.మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం, కాంగ్రెస్ పార్టీ 14 నెలల పాలన పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఈ ఫలితాలే ఒక ఉదాహరణ అని అన్నారు. ఈ ఎన్నికల్లో విజ్ఞులయినటువంటి మేధావులు, పట్టభద్రుల చాలా ఆలోచనాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకొన్నారని చెప్పారు. ఎంతోమంది డబ్బు మూటలతో ముందుకు వచ్చిన వారికి దీటైన సమాధానం ఇచ్చినటుంటి మేధావులకు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని ప్రశాంత్ ,మంచి కట్ల మల్లేష్ ,గుండేటి శివశంకర్ ,జిట్టా కుమార్ ,అనూకారీ సాయి,చల్ల అనుష్,గంగు సంపత్,వడ్లూరి సుధాకర్,కోటేష్,తాడూరి శివ,గంగారాం,అర్ధవేలి శీను ,కోటగిరి ప్రశాంత్ ,హరీష్,పవన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 6:**



మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం ఫ్రెండ్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతుకూరి శ్రీనివాస్ (సాక్షి) ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ) బొల్లవరం విజయానందరావు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి) సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ) మాటేటి కుమార్ (జనం సాక్షి) కోశాధికారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్) కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్) గువ్వల రమేష్ (వార్త రూరల్) వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం) శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు) కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

# అర్జీ1 లో మహిళలకు ఆటల పోటీలు



**గోదావరిఖని , మార్చి 6 (ప్రజాజ్యోతి )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీవన్ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు గురువారం స్థానిక జీఎం కాలనీ లోని గోదావరి కళా ప్రాంగణం లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జి1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు.మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.పిరమిడ్ విత్ గ్లాస్,బాల్ ఇన్ బాస్కెట్,లెమన్ ఇన్ స్పూన్,మ్యూజికల్ చెయిర్,సూదిలో దారం,త్రోబాల్,బాంబ్ ఇన్ దిసిటి తదితర ఆటలలో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు,ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సేవా జాయింట్ సెక్రటరి బీనాసింగ్,సీనియర్ పిఓ లు హనుమంతరావు,శ్రావణ్ కుమార్,స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి,స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేశ్,సేవా కోఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

# ఆర్నకొండలో బిజెపి సంబరాలు



**చొప్పదండి, మార్చి 6 ( ప్రజా జ్యోతి ):**

భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థి డాక్టర్ చిన్నమైల్ అంజి రెడ్డి గెలుపొందిన సందర్భంగా చొప్పదండి రూరల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్నకొండలో గెలుపు సంబరాలు జరుపుకున్నారు. చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విజయానికి కారకులైన బూత్ ఇన్చార్జి , ప్రబారీలకి సీనియర్ నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. పదాధికారులకి రాష్ట్ర పదాధికారులకి బూత్ అధ్యక్షులకి ముఖ్యంగా కార్యకర్తలకి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఓటేసి ఆదరించినటువంటి గ్రాడ్యుయేట్లకు ధన్యవాదాలు తెలిపారు. పట్టభద్రులు భారతీయ జనతా పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లప్పుడూ వారి సమస్యల పరిష్కారానికై పోరాడుతుందని అన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి ), మార్చి 6**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పుల పల్లె గ్రామానికి చెందిన చీపెల్లి చంద్రశేఖర్ అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు బాధితున్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు ఆర్థిక సహాయం అందజేశారు ఈయన వెంట మాజీ సర్పంచి మాదాసి సతీష్ తోపాటు జిల్లాల శ్రీనివాస్ జిల్లాల ప్రభాకర్ దెయ్యాల రాజకుమార్ అల్లంల రవి తేజ లు ఉన్నారు

## పన్ను బకాయిలు 100 శాతం వసూలు చేయాలి



**చొప్పదండి ,మార్చి 6 ( ప్రజా జ్యోతి ):**

పన్ను బకాయిలు 100 శాతం వసూలు చేయాలని పురపాలక పాలన కమిషనర్, డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ఆదేశించినట్లు చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఈ మేరకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 31వ తేదీలోగా ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు వసూలు చేయాలని సమావేశంలో కమిషనర్ సూచించారు.

## ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

### ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు /ఉర్దూ/హిందీ పరీక్షకు (97.87%) మంది విద్యార్థులు హాజరు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి-06:**



జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4900) మంది హాజరు కావాల్సి ఉండగా, (4796)మంది హాజరు కాగా, (104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## కాపర్ వైర్ దొంగతనం కేసులో అరెస్ట్



**చొప్పదండి ,మార్చి 6 ( ప్రజాజ్యోతి ):**

చొప్పదండి లోని శ్రీరామ ఇంజనీరింగ్ షాపులో కాపర్ వైర్ దొంగతనం చేసిన నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. బస్టాండ్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పెద్ద సంచి తో అనుమానాస్పదంగా కనిపించారు. వారిని విచారించడానికి దగ్గరికి వెళ్ళగా పారిపోతున్న క్రమంలో పట్టుకున్నామని తెలిపారు. మహేష్, అభిషేక్, శివ ప్రసాద్ స్నేహితులని ఈజీ మనికి అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. మహేష్ ,శివప్రసాద్ అనే వ్యక్తులు గతంలో వేములవాడలో బైక్ దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చారని చెప్పారు. అభిషేక్ గంజాయి విక్రయిస్తూ చొప్పదండి పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చాడన్నారు. వీరు ముగ్గురు కలిసి కాపర్ వైర్ దొంగిలించి హరీష్ అనే వ్యక్తి సాయంతో ప్రసాద్ అనే వ్యక్తికి విక్రయించారు. 100 కిలోల కాపరు అమ్మగా వచ్చిన 35 వేల రూపాయల నుండి మహేష్ 20000 రూపాయలు తీసుకున్నాడు. మిగతా రూపాయలు శివ, అభిషేక్, హరీష్ తీసుకున్నారు. 20000 రూపాయలతో మహేష్ ఫోన్ కొన్నాడు. వాహనాలు తనిఖీ సమయంలో మహేష్, అభిషేక్ పట్టుబడ్డారు. నిందితుల నుండి 50 కిలోల కాపరు వైరు, ఒక ఐక్యు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ వివరించారు.

# కనీస వేతనం నిర్ణయించాలని సిఐటియు ధర్నా

**పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి) మార్చి 6:**




పెరుగుతున్న నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26000 నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీఓలను 2024 జనవరి 29న విడుదల చేసిందని, వేతనాలు నిర్ణయం అశాస్త్రీయంగా చేసింది. ఉన్న కరువు భత్యం (విడిఏ)ను ప్రస్తుతం పొందుతున్న బేసిక్ వేతనంలో కల్పారే తప్ప కొత్త డ్రాఫ్ట్ జీఓలలో ఒక్క పైసా పెంచలేదు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీఓలను సవరించాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జీఓల కాల వ్యవధి ముగిసి 12 నుంచి 18 సంవత్సరాల కాలం గడిచినా సవరించ లేదు అన్నారు. దీనితో రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులు, పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, రైస్ మిల్, రైల్వే, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ట్రాన్స్పోర్ట్, బిల్డింగ్, ఆర్ ఎఫ్ సి ఎల్, బసంత నగర్, తదితర రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. చివరిసారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఐదు రంగాలకు రూ. 18,019/– గా సవరించి 5 జీఓలను విడుదల చేసి గెజిట్లో ముద్రించకుండా తొక్కిపెట్టి అమలు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే తగ్గించి డ్రాఫ్ట్ జీఓలను విడుదల చేయడం అన్యాయం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా పారిశ్రామిక యజమానుల లాభాలను పెంచడం కోసం మాత్రమేకార్మికుల వేతనాలు పెంచడం లేదు. కనీస వేతనాల సలహా మండలిలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సిఐటియుతో పాటు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించలేదు అన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకొని రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రంలోని కార్మిక సంఘాలను, కార్మికులను ఐక్యం చేసి సమరశీల పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏ ఓ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి,జిల్లా సహాయ కార్యదశులు ఎం,రామాచారి, సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, సిహెచ్, అరవింద్,వివిధ సంఘాల నాయకులు ఎన్, శంకర్, జి, లక్ష్మారెడ్డి, బ్రహ్మచారి, మహేందర్, ఎండి, కాజా , లక్ష్మీనారాయణ, ఉపేందర్, బొంకూరి సాగర్, మల్లేష్, తిరుపతి, మహేష్, గట్టయ్య, చందు, సురేష్, అంబాల లక్ష్మణ్, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ఉత్తీర్ణులు అప్రెంటీస్షిప్ మేళాకు దరఖాస్తులు ఆహ్వానం

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి 6:**

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ ల నందు ఏ ట్రేడ్ లో ఐ.టి.ఐ పూర్తి చేసిన అభ్యర్థులకు మార్చి 10వ తేదీ సోమవారం ఉదయం 09.30 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి మేళాకు తోషిబా ,ఎల్ & టి , జాన్సన్ లిఫ్ట్స్ ఇండియా ,టాటా ఏరోస్పేస్, వరుణ్ మోటార్స్, ఆదర్శ మోటార్స్. రాణే ఇంజిన్ వాల్వ్స్ ,ఐ. టి. సి. టెక్నాలజీస్ హైదరాబాద్ కరీంనగర్ నుండి వివిధ కంపెనీలు వస్తున్నాయిన్నారు . ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటీస్షిప్ వెబ్సైట్ https://www.apprenticeship-india.gov.in/ నందు రిజిస్టర్ చేసుకుని సరియైన ధృవ పత్రాలతో (ఎస్ ఎస్ సి , ఐ టి ఐ , బయోడేటా, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు, ఇతర ధృవ పత్రాలతో) పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. లో హాజరు కాగలరు. వివరాల కొరకు ఎన్. మల్లికార్జున స్వామి , ట్రైనింగ్ ఆఫీసర్ & అప్రెంటీస్షిప్ అడ్వైసర్ ఫోన్:9989616132 , జి. శ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్, ఫోన్:9703113881 గార్లను సంప్రదించగలరని పేర్కొన్నారు.

# సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి 6:**





కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా Crypto/Bitcoin Frauds, MLM Fraud బాధితులు వుంటున్నారు.దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యంతో సైబర్ awiairness కార్యక్రమం లో భాగంగా డిజి శిఖా గోయల్ రామగుండం కమిషనర్ పోలీస్ శ్రీనివాస్ ల ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం పెద్దపెల్లిలోని ఐటిఐ కళాశాల పెద్దపల్లిలో క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్స్, మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఫ్రాడ్స్, గురించి మరియు సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జే కృష్ణమూర్తి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరు అని వివరించి ఒకవేళ అలాంటి డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే వాటికి ఎలా స్పందించాలి, మల్టీ లెవెల్ మార్కెటింగ్,చైన్ లింక్ సిస్టం, బిట్ కాయిన్స్, క్రిప్టో కరెన్సీ, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు వారికి వివరించడం జరిగింది. అంతే కాకుండా సైబర్ క్రైమ్ కు గురైనట్టయితే వెంటనే www.cybercrime.gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాల గురించి వారు తెలుసుకున్నది వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలి అని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని వారికి కి సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ శంకర్, మరియు కానిస్టేబుల్స్ వెంకటేష్ కుమార్ లు మరియు ఐటిఐ కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

**హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

*జమ్మికుంట, మార్చి 6, (ప్రజాజ్యోతి )*



వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి, మహలక్ష్మి, బొడ్రాయి, సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని,గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు.శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు,వీణవంక మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తిరుగులేని శక్తిగా బిజెపి

**బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ అన్ పార్టీ... కాంగ్రెస్ కౌంట్ డౌన్ మొదలైంది..**

**బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం రెయ్యింబవల్లు కష్టపడిన పార్టీ శ్రేణులకు , అండగా నిలిచిన ఉద్యోగ ఉపాధ్యాయులు, పట్టభద్రులకు ధన్యవాదాలు...**

**8వ తేది శనివారం రోజున కరీంనగర్ లో జరిగే విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**




*కరీంనగర్ బ్యూరో, మార్చి06, (ప్రజాజ్యోతి)*

ఉమ్మడి కరీంనగర్ , అదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అవతరించిందని , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు చారిత్రకమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం రోజున చేపట్టబోయే విజయోత్సవ ర్యాలీ సందర్భంగా ముఖ్య నేతల తో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు. బిజెపి కి ఈ ఎన్నికల్లో అండగా నిలిచిన టీచర్స్, పట్టభద్రుల కు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనబడిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయ మాటలు మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. ప్రధానంగా ఉద్యోగులు ,పట్టబద్రులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని , అందుకే ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చారన్నారు. బిజెపిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలు ఏకమై , అనేక కుట్రలు కుతంత్రాలు చేసి , విచ్చలవిడి డబ్బులు పంపిణీ చేసిన ఆ రెండు పార్టీలకు గుణపాఠం వచ్చే విధంగా టీచర్స్ పట్టభద్రులు తీర్పు ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంటర్ మొదలైందని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందన్నారు. శనివారం రోజున కరీంనగర్ లో బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇట్టి విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిధులుగ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీ శనివారం రోజున మధ్యాహ్నం 3:00 కు కరీంనగర్లోని వైశ్య భవన్ నుండి ప్రారంభమై తెలంగాణ చౌక్ వరకు కొనసాగుతుందన్నారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీని బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బోడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు , డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల పు రమేష్ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , కరీంనగర్ పార్ల మెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , రంగు భాస్కరాచారి , కన్న కృష్ణ, సాయిని మల్లేశం, కళ్లెం వాసు దేవ రెడ్డి , కోశాధికారి వైద రామానుజం , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య జి ల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర , అలివేలు సమ్మిరెడ్డి , బండ ర మణారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షు రాలు చొప్పరి జయశ్రీ , నాయకురాలు శిల్ప వేదం , ఎస్సీ , ఎస్టి మోర్చా అధ్యక్షు లు సోమిడి వేణు ప్రసాద్, కట్టరాజులతోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, జోన్ అధ్యక్షులు , ఇన్చార్జులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు

**- కే. జై సింగ్ , జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి**




*కోరుట్ల మార్చి 06 ప్రజాజ్యోతి ప్రతినిధి*




ముందస్తు అనుమతి లేకుండా పట్టా, ప్రభుత్వ భూముల నుండి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు, భూగర్భశాఖ అడిషనల్ డైరెక్టర్ (ఏ డీ) కే. జై సింగ్ తెలియచేసారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల మండలంలోని ఏకీన్పూర్,అయిలాపూర్ గ్రామాలలోని మట్టి గుట్టలను పరిశీలించామన్నారు. అక్రమంగా మట్టిని తరలించి వారిపై అపరాధ రుసుం విధింపుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏడీ తో పాటు మండల తహసిల్దార్ కిషన్, గిర్ధావర్ రాజేందర్ రావు,మండల సర్వేయర్ కుమారస్వామి ఉన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు



*జగిత్యాల టౌన్,మార్చి 6,(ప్రజాజ్యోతి )*

కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ చిన్నమెల్ అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా వద్ద గురువారం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు మరియు జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో మానసా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి కి సిల్వర్ మెడల్

*జగిత్యాల్ టౌన్,మార్చి 6, (ప్రజాజ్యోతి ).*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ 9వ తరగతి విద్యార్థిని గోనెల అక్షయ కరీంనగర్లో జరిగిన తెలంగాణ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2025 పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి సిల్వర్ మెడల్ సాధించింది. కటా, కుమిటే, వెపన్ కేటగిరీలో తన ప్రతిభను చాటుకొని అగ్రస్థానంలో నిలిచింది. అక్షయ కఠినమైన శ్రమ, నిబద్ధత, పాఠశాల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ఈ విజయాన్ని సాధించగలిగిందని ఆమె విజయంతో పాఠశాలకు గొప్ప గౌరవం వచ్చిందని,మా పాఠశాల విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా క్రీడలు, కళలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే దిశగా మా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుంది అని పాఠశాల ప్రిన్సిపల్ రజిత రావు అన్నారు.ఈ సందర్భంగా అక్షయను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టరులు శ్రీధర్ రావు , హరిచరన్ రావు,మౌనిక రావులు పాల్గొని భవిష్యత్తులో అక్షయ మరిన్ని గెలుపులను సాధించాలని ఆకాంక్షించారు.

## జగిత్యాల పట్టణంలో వర్కింగ్ హాస్టల్ ప్రారంభం

*జగిత్యాల రూరల్, మార్చి 6, (ప్రజాజ్యోతి )*



జగిత్యాల పట్టణంలోని పాత బస్ స్టాండ్ దగ్గర ఓల్డ్ ఎల్ ఐ సి వెనుకాల సంతోష్ నగర్ లో జగిత్యాల మండలం మోర పెల్లి గ్రామానికి చెందిన హెచ్.జి సభ్యురాలు రజియా ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో మహిళా శక్తి లేడీస్ హాస్టల్ ఏర్పాటు చేశారు ఇట్టి హాస్టల్ ను డాక్టర్ నిఖిల్ చంద్ర ఎండి ఆధ్వర్యంలో జగిత్యాల లో ప్రారంభించారు ఈ హాస్పిటల్ స్టూడెంట్స్ అండ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ గా ప్రారంభిస్తున్నాము అని తెలిపారు, ఇట్టి యూనిట్ ను డిపిఎం ఎఫ్ఎం అదికారులు సందర్శించి యూత్ సభ్యురాలి కుటుంబ సభ్యలను అభినందించారు. ఈ హాస్టల్లో పరిసర ప్రాంతంలో ఉద్యోగం చేసేందుకు వెళ్లే మహిళలకు, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేటందుకు ఈ హాస్టల్లో ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి అని ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులు తెలిపారు.

## కోరుట్ల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

**– ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



**కోరుట్ల మార్చి 06 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల ప్రజల అకాంక్షలు నేరవేర్చడంలో పాలకులు పరిపూర్ణత ప్రదర్శించాలని సమస్యల పరిష్కారం లో జాప్యం చేయకుండా తగు సమయంలో న్యాయం చేయాలని కోరతూ కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ నేత, జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆర్డీవో ను కోరారు.గురువారం కోరుట్ల లో ఆర్డీవో ను కలిసిన సందర్భంగా పలు అంశాలపై వినతి సమర్పించిన నాయకులు అర్హత కలిగిన నిరుపేదలకు ఇండ్ల సౌకర్యం కల్పించాలని, చెరువులు, కుంటలు కాపాడాలని కబ్జా స్థలాలు పరిరక్షించేందుకు కృషి చేయాలని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, నాయకులు ఇట్యాల రాజేందర్, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ఇండ్లను అర్హులకు కేటాయించాలి

**– యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్**



**కోరుట్ల మార్చి 06 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీ, యాసీన్ గుట్ట, మాదాపూర్ కాలనీ, అల్లామియా గుట్ట ప్రాంతాల్లో నిర్మించబడిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అనేక గృహాలు ఇప్పటికీ ఖాళీగా ఉండటంతో, అర్హులైన నిరుపేదలకు వాటిని తక్షణమే కేటాయించాలని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ కోరుట్ల ఆర్డీఓ దివాకర్ రెడ్డి నీ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న కొంత మందికి మరోసారి గృహాలు కేటాయించబడ్డాయి. మరికొందరికి అయితే రెండు ఇండ్లు మంజూరయ్యాయి. అయితే, అసలు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు మాత్రం గృహానికి నోచుకోలేకపోవడం అత్యంత బాధాకరం." అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా జరుగుతున్న ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందని ముజాహిద్ పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఇండ్లను సత్వరమే అర్హులైన పేద ప్రజలకు కేటాయించాలని, ఈ కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. "అవసరమైతే మా సంస్థ పూర్తిగా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంది." అని ఆయన స్పష్టం చేశారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సంస్థ ప్రతినిధులతో చర్చించేందుకు ముందుకు రావాలని ముజాహిద్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని, సమస్య పరిష్కారం కోసం మరిన్ని కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేట భాస్కర్. ప్రజా సంఘాల అధ్యక్షుడు. సీపీఎ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు. చెన్న విశ్వనాథం, జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ ఇలియాస్ ఖాన్,ఇట్యాల రాజేందర్ గంగాపుత్ర సంఘం నాయకుడు. సోషల్ ఆక్సివిస్ట్ అబ్దుల్ రహీం, అబ్దుల్ బారి. ముజఫర్ మొహియుద్దీన్ హైదర్. తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి

**– బీజేపీ సీనియర్ నేత డాక్టర్ రఘు చిట్నేని**

**కోరుట్ల మార్చి 06 ప్రజాజ్యోతి ప్రతినిధి**






ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని బీజేపీ సీనియర్ నేత, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గురువారం కోరుట్ల పట్టణంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆది నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అప్పటి కాంగ్రెస్ ప్రతినిధులు అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఆశించిన మేరకు పాలన అందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమమైన మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర కర్మకారాన్ని గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా గాలికి వదిలేశాయని పేర్కొన్నారు. సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృతంలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అసలైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. అసలు నిజాం షుగర్ ఫ్యాక్టరీలను నాశనం చేసిందే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలని విమర్శించారు. 2013లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చక్కెర కర్మగారాన్ని, ఇక్కడ చెరకు రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ లేఆఫ్ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తూ చక్కెర కర్మాగార రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అయినప్పటికీ చక్కెర కర్మగారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అప్పట్లోనే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇక్కడి చెరుకు రైతులు, పసుపు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల నవోదయ విద్యసంస్థను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇక్కడ రెండు యూనిట్లను ఏర్పాటు చేయడానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మొదటి నుంచి కృషి చేశారని గుర్తించారు. ఆయన కృషి మేరకు ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఒకటి, నిజామాబాద్ పార్లమెంటరీ పరిధిలో ఉన్న జక్రాన్ పల్లిలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ఇదంతా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ తీసుకోవడం కారణంగానే సఫలీకృతం అయ్యామని వివరించారు. అయితే నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో ఇటీవల నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందు వచ్చినప్పటికీ అక్కడ ఎమ్మెల్యే అవగాహన లేని కారణంగా తాత్కాలికంగా అక్కడ నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం నిలిచిపోయిందని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిజం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని గత ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడిపిస్తుందని ఆశించిన చెరుకు రైతులకు మాత్రం నిరాశే మిగిలిందని ఆరాపించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల మంది చెరుకు రైతుల ఆవేదనను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పట్టించుకోని ఇదంతా చేస్తూ ఉంటే ఇతర పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదని ఎద్దేవ చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని ఆది నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా నవోదయ గురుకుల పాఠశాల ఏర్పాటులో సైతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేశారు. ఆయన చొరవ మేరకు ఇటీవల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో రెండు నవోదయ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కానీ నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అక్కడ అవగాహన లేమితో నిజం షుగర్స్ భూములలో నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి కొంతమేర ప్రయత్నాలు జరిగాయని, అది సఫలీకృతం కాకపోవడంతో నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి మరో సంవత్సరం పడుతుండడంతో ఇక్కడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటు చెరుకు రైతులు, ఇటు విద్యార్థులను మోసం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ కి మాత్రమే దక్కుతుందని విమర్శించారు. ఇప్పటికైనా సం బంధిత పార్టీ నేతలు కళ్ళు తెరిచి అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన సహకారం అందించాలని హితువు పలికారు.

# భగవంతుడికి మాకు మధ్య అర్చకులే వారదిలాంటి వారు, మీ నిర్ణయమే నా నిర్ణయం

**–విప్ లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి (మార్చి 06)ప్రజా జ్యోతి :**



మార్చి నెల 10 వ తేదీ నుండి ప్రారంభం కానున్న జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఆలయ అర్చకులు,వేద పండితులు, ఆలయ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ,కళ్యాణ ఏర్పాట్లు,తదితర అంశాలపై చర్చించారు.అనంతరం విప్ మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవల్లో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని,మొదటి సారిగా స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయంలో కాకుండా బయట నిర్వహించడం జరుగుతుందని,దానికి సంబంధించి భూమి శుద్ధి, ఇతర కార్యక్రమాలు ఏవి ఉన్న ఆలయ అర్చకులు,వేద పండితులు,బ్రాహ్మణోత్తముల సలహాలు సూచనల మేరకు నిర్వహించడం జరుగుతుందని,ఇందులో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,మీ నిర్ణయమే తన నిర్ణయమని,భగవంతుడికి మాకు మధ్య అర్చకులే వారదిలాంటివారని,కళ్యాణం నిర్వహించడానికి ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల పరిపాలన అనుమతులు రావడం జరిగిందని,కళ్యాణం అనంతరం స్థలం చుట్టూ వెన్సింగ్ వేసి అందులోకి ఎవ్వరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని,దానికి అవసరమైన నిధులను ఏసీడీపీ నిధుల నుండి ఇస్తానని,ఇక్కడ ఒక గోశాల ఏర్పాటు చేయాలని కూడా నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,తప్పకుండా నా స్వంత ఖర్చులతో గోశాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, స్వామి వారి నిత్యాన్నదాన విషయంలో కూడా స్థలం సేకరణ విషయంలో స్థల యజమానులతో మాట్లాడి స్థలాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు.